క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

పెరవలి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మల్లేశ్వరం, ముక్కామల, ఖండవల్లి, పెరవలి ఫీడర్లలో మరమ్మతుల పనులు కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఎలక్ట్రికల్ డీఈ బి.వీరభద్రరావు తెలిపారు. పెరవలి, తీపర్రు, కాకరపర్రు, అజ్జరం, వెంకట్రాయపురం, నల్లాకులవారిపాలెం, ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

ఉండ్రాజవరం: వార్షిక మరమ్మతుల నిమిత్తం ఉండ్రాజవరం, వెలగదుర్రు, సత్యవాడ గ్రామాలకు శుక్రవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 11.30 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయనున్నట్టునిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు గురువారం తెలిపారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ఉండ్రాజవరం: రాష్ట్రంలో పేద ప్రజలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని మోర్త సొసైటీఅధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర అన్నారు. మోర్త గ్రామంలో గురువారం 106 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను సర్పంచ్ చిటికెన సుజని చేతుల మీదుగా అందజేశారు. ఎంపీటీసీ సభ్యులు జానీ నాగలక్ష్మి, వి.రాణి, వార్డ్ మెంబర్లు, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహారం, పరిశుభ్రతపై శిక్షణ

నల్లజర్ల: ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమరవాణా తదితర అంశాలపై గ్రామ సంఘ అధ్యక్షులకు వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసినట్టు ఏపీఎం విజయనిర్మల కుమారి తెలిపారు. రీసోర్సు పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ బాలలపై జరుగుతున్న శారీరక, మానసిక లైంగిక, నిర్లక్ష్యపూరిత వేధింపులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

ముమ్మరంగా ఇంటింటికీ సీఎం లేఖల పంపిణీ

నిడదవోలు : కులం, మతం, ప్రాంతం, రాజకీయ నేపథ్యం చూడకుండా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబం ఏ మేరకు లబ్ధి పొందారో గుర్తు చేసేందుకు సీఎం వైఎస్ జగన్ పంపించిన చెప్పాడంటే- చేస్తాడంతే పేరిట ప్రతి కుటుంబం పొందిన లబ్ధిని వివరిస్తూ రూపొందించిన సీఎం లేఖలను పట్టణంలో గురువారం వార్డు కౌన్సిలర్లు, వలంటీర్లు గడప గడపకు వెళ్లి అందజేశారు. ప్రలజకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ముగండి కృపానందం, జేసీఎస్ కన్వీనర్ ఎస్‌కే ఛాన్‌భాషా, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే పూర్యారావు, మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, మేడపాటి సరిత, బిర్రె పార్వతి, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల ముకుంద రావు, నాయకులు రాంబాబు రెడ్డి గారు, అడపా రాజు, బండి రాజేష్, నాగళ్ళ శ్రీనివాస్, టేకు రాజు, క్లెం నాని, దెయ్యాల అర్జున్, కొండపల్లి సత్య, సప్ప కొండబాబు, మూతిన సురేష్, మహమ్మద్ షఫీ, కొమ్మిశెట్టి సాయి రాం, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

ఉండ్రాజవరం : స్వర్గీయ గన్నమని శేషగిరిరావు స్మారక ప్రతిభ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం గురువారం ఉండ్రాజవరం పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలో ఓవరల్ ఛాంపియన్‌గా ఉండ్రాజవరం ప్రాథమిక పాఠశాల-1 నిలిచింది. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు ఉండ్రాజవరం ఎంపీపీఎస్-1 నిలవగా తృతీయ స్థానం కాల్దారి -3 పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి ఎంఈవో-2 డి.శారద జ్యోత్స్న, మండల విద్యాశాఖాధికారి-1 సీహెచ్ సక్సేనారాజు బహుమతులు అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిడదవోలు డివిజన్
90102 34548 (కొవ్వూరు)
90100 51493 (నిడదవోలు)
90100 68395 (గోపాలపురం)
Office mail : tpgadvt@gmail.com

సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: ప్రజల సంక్షేమమే ధ్యేయం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో తోడు నిలబడి అంతా మద్దతివ్వాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత కోరారు. పల్లంట్లలో గురువారం సాయంత్రం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేశారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ మండల కార్యాలయాన్ని మంత్రి వనిత, పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి వెంకటసతీష్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి తానేటి వనిత మాట్లాడారు. ఏప్రిల్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అంతా కలిసికట్టుగా పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు. ప్రతిపక్షాలు అన్ని కలిసి అనేక అస్త్రాలు ఉపయోగిస్తున్నాయని దీనిని ప్రజలు గమనించాలన్నారు. ఎంత మంది గుంపుగా వచ్చినా జగనన్న ఒంటరిగా యుద్ధానికి సిద్ధమయ్యారని ఆమె తెలిపారు. మీ రంతా జగనన్నకు అండగా ఉండి కలిసి పనిచేసి పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. పోలింగ్ బూత్‌లో రెండు ఓట్లు ఇస్తారని, వాటిని ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఆమె కోరారు. రాజమహేంద్రవరం పార్లమెంటరీ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లంట్ల ఎండుమిర్చికి బ్రాండ్ ఇమేజ్ తీసుకువస్తానని



పల్లంట్ల సభలో మాట్లాడుతున్న మంత్రి వనిత, చిత్రంలో పార్లమెంటరీ ఇన్‌చార్జి శ్రీనివాస్



కోమటికుంటలో నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి వనిత

రైతులకు హామీ ఇచ్చారు. బస్సు సౌకర్యం లేదని ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని, తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే బస్సు సౌకర్యం కల్పిస్తానని, ఈ ప్రాంత సమస్యలను పార్లమెంట్‌లో వినిపించి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రామంలో అవంతీ ఫౌండేషన్ సహకారంతో రూ.2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్, డీసీసీబీ, సొసైటీ నిధులు రూ.43 లక్షల వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ ఫ్యాక్టరీ సెంటర్(గిడ్డంగి), వైఎస్సార్ సీపీ మండల కార్యాలయాన్ని మంత్రి వనిత, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ప్రారంభించారు. తొలుత గ్రామంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు మంత్రి వనిత, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, ఎంపీపీ కేవీకే దుర్గారావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి సూర్యనారాయణ, మహిళా విభాగం నియోజకవర్గ కన్వీనర్ గారపాటి రమాప్రభ, మండల కన్వీనర్ కె.హైమావతి, గ్రామ సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకటశ్రీనివాస్, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గడా రాంబాబు, పార్టీ నాయకులు, సొసైటీల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారమే పరమావధిగా ప్రతిపక్షాలు పని చేస్తున్నాయి : మంత్రి వనిత

గోపాలపురం: ప్రతిపక్ష పార్టీలు అధికారమే పరమావధిగా పనిచేస్తున్నారే తప్ప అభివృద్ధి సంక్షేమం కోసం కాదని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. కోమటికుంట సచివాయం వద్ద గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమలంఓ ఆమె మాట్లాడారు. అనంతరం జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన బోరును మంత్రి ప్రారంభించారు. గ్రామంలో సీసీ, రోడ్లు, హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. సర్పంచ్ వెలగా ప్రమీలారాణి, వెలగా శ్రీరామమూర్తి, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల బాస్కరారావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండల కన్వీనర్ నాగరాజు, మహిళా కన్వీనర్ కవిత, ఎంపీటీసీ కనకదుర్గ, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ రైతు విభాగ రాష్ట్ర సెక్రటరీగా శైలేందర్

చాగల్లు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగపు సెక్రటరీగా మండల సీనియర్ నాయకులు శైలేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని చంద్రవరం గ్రామానికి చెందిన శైలేందర్ నియామకంపై ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ గారపాటి విజయదుర్గ శ్రీనివాస్, జెఏసీ నాయకులు బండి అశోక్‌బాబు, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పొగాకు రైతు సంఘం అధ్యక్షుడిగా ఇల్లూరి రాంబాబు



గోపాలపురం: స్థానిక పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడిగా వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన ఇల్లూరి రాంబాబును గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మాజీ రైతు సంఘం అధ్యక్షుడు పిన్నమనేని మధుమోహన్ తెలిపారు. పొగాకు రైతుల సమస్యలను బోర్డు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా పనిచేస్తానని రాంబాబు తెలిపారు. త్వరలో నూతన కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. రాంబాబును రైతు నాయకులు పరమి జగదీష్, కొర్లపాటి రాము, యొల్లిన భాస్కరరావు, దుగ్గిరాల రాంబాబు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, కూసం రామమోహన్‌రెడ్డి, వేలం కేంద్రం సిబ్బంది ఘనంగా సత్కరించారు.

అభివృద్ధితో మారిన గ్రామాల రూపురేఖలు

- వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకటరావు
- వేగేశ్వరపురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

తాళ్లపూడి: గత ప్రభుత్వాలు చేయని విధంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం ద్వారా వాటి రూపు రేఖలు మారాయని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఇన్‌చార్జి, ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. మండలంలోని వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులకు తలారి వెంకట్రావు ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.20 క్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో



వేగేశ్వరపురంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకటరావు

నాడు-నేడు కింద రూ.46.62 లక్షలతో, స్థానిక ప్రాథమిక పాఠశాలలో రూ.21.67 లక్షల వ్యయంతో పూర్తి చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం సచివాలయం వద్ద గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దివంగత కొమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, ఆహార పొట్లాలు అందజేశారు. ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు శీర్ల బ్రంహనందం, సిద్దంశెట్టి కృష్ణ, పిట్టా శ్రీను, పోశిన శ్రీకృష్ణదేవరాయులు, వల్లభశెట్టి శ్రీనివాస్, ఎం.దమయంతి, ఎల్లిన శివ, శీర్ల అచ్చిబాబు, మారిశెట్టి వెంకన్న బాబు, ముళ్ల పోశిబాబు, విత్తం నాని, ఆంజనేయులు, మహేష్, పోశియ్య, ఎంఈవోలు సీహెచ్‌బాలా మణి, సీహెచ్ నెహ్రూజీ, వివేకానంద, పంచాయతీ కార్యదర్శి డీఎస్ సీ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు మేలు చేసేలా సీఎం జగనన్న పాలన

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- గ్రామ సచివాలయ, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభం

నిడదవోలు రూరల్: దేశ చరిత్రలోనే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. నిడదవోలు మండలం పందలపర్రు గ్రామంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.26.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనం, కోరుపల్లిలో రూ.43.60లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, అట్లపాడులో రూ.26.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనం, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పులుమంతుల నాగదుర్గ, మొక్కరాల శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీటీసీ సభ్యులు ఈరి గంగరాజు, కె.అనంతలక్ష్మి సత్యవతి, సొసైటీ అధ్యక్షుడు శీలంశెట్టి సూర్యనారాయణ, యాళ్ల రామారావు, శ్రీహరి, జేసీఎస్ మండల కన్వీనర్ పోలయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవనం శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం

ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

పెరవలి: వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో ఉత్సాహం పొంగింది. ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం మోటారుసైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. కానూరు కొండాలమ్మ అమ్మవారి గుడి వద్ద నుంచి నడుపల్లి కోట, నడుపల్లి, కానూరు, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు, కాకరపర్రు, పెరవలి, కాపవరం, కొత్తపల్లి అగ్రహారం, నల్లాకులవారిపాలెం, ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం గ్రామాల మీదుగా 1800 మోటారుసైకిళ్లతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు శంఖారావంగా ఈ ర్యాలీ ప్రారంభమైయ్యిందని ఇదే ఉత్సాహంతో వైఎస్సార్ శ్రేణులు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వీరమళ్ళ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజనీ, సర్పంచులు, దాసం వెంకన్న, భావన మధు,



మోటారుసైకిల్ ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు, వైఎస్సార్ సీపీ శ్రేణులు

గుబ్బల శ్రీనివాస్, కేతా త్రిమూర్తులు, పంతం చిన్న, మండ చినవెంకటరెడ్డి, పోలిశెట్టి బాలాజీ, బంటుమిల్లి రత్నాజీరావు ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో

ఉండ్రాజవరం: మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణుల బైక్ ర్యాలీ పాలంగి నుంచి పిట్టల వేమవరం వరకూ సాగింది. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పాలంగి గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి శరత్‌బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోఠారు సత్య నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

నెలా పది రోజుల్లో టిడ్కో ఇళ్లు అందిస్తాం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు హామీ
- టిడ్కో ఇళ్ల పనులను పరిశీలించిన తలారి

కొవ్వూరు: పట్టణంలో పేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లల్లో అసంపూర్తి పనులు పూర్తి చేయించి మరో 40 రోజుల్లో లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు ప్రకటించారు. గురువారం టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాల కల్పన పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. త్వరితగతిన అసంపూర్తి పనులు పూర్తి చేయించాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైస్ చైర్ పర్సన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కర రావు, కౌన్సిలర్లు రమేష్, నాగమణి, శరత్, సూర్యచంద్రరావు, టీఎంజీ భవానీ, టిడ్కో డీఈఈ అఫ్రిన్, కాంట్రాక్టర్ ఎంఎస్ఆర్ ద్వారకా, మున్సిపల్ కమిషనర్ కె.డానియేలు జోసఫ్, విజయ్‌కుమార్, చోప్పా అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరులో టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

సంక్షేమ పాలనను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- 22వ వార్డులో ఇంటింటా ప్రచారం

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గడచిన 58 నెలలుగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి అన్నీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందని ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ వర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. పట్టణంలో 22వ వార్డులో ఇంటి ఇంటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు అందించిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను తెలియజేసే కరపత్రాలను పంచుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైస్ చైర్ పర్సన్ గండ్రోతు అంజనీదేవి, వార్డు కౌన్సిలర్ కంఠమణి రమేష్‌బాబు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. దేచెర్ల గ్రామంలో గురువారం రాత్రి ఎమ్మెల్యే తలారి వెంకట్రావుకి మద్దతుగా ఆయన కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



కొవ్వూరు 22వ వార్డులో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ఆశీస్సులు అందించండి

కొవ్వూరు: పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో కృపా పాస్టర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జార్జి పీటర్ చర్చిలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్నీ వర్గాల సంక్షేమంతో పాటు, రాష్ట్రాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి మీ ఆశీస్సులు అందించాలని కోరారు. పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్‌బాబు, కోశాధికారి ఎస్.జాన్‌బాబు, ఏబీనేజర్ ప్రార్థన మందిరం ఇందిరమ్మ కాలనీ పాస్టర్ కె.మనోహర్ ప్రసాద్, మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ సొసైటీగా కానూరు ఎంపిక



చెక్కు అందుకుంటున్న సొసైటీ అధ్యక్షులు కరుటూరి భాస్కరరావు

పెరవలి: రాష్ట్రంలో ఉత్తమ సొసైటీగా పెరవలి మండలం కానూరు సొసైటీ ఎంపికైనట్టు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్ కమిషనర్ ఎ.బాబు పేర్కొన్నారు. మంగళగిరిలో ఆ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం ఆయన చేతుల మీదుగా సొసైటీ అధ్యక్షుడు కరుటూరి భాస్కరరావు అవార్డు అందుకున్నారు. సొసైటీ అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ఉందని, అంతే కాకుండా రైతులకు సొసైటీ నేరుగా రుణాలు ఇవ్వడంలో, వసూళ్ళు చేయడంలోను, డిపాజిట్లు సేకరించటంలోను, వివిధ రకాల వ్యాపారాలు చేయటంలోను ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు ఇస్తున్నామని తెలిపారు. సొసైటీకి నగదు రూపేణా రూ.25 వేలు రివార్డు ప్రకటించి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కరుటూరి భాస్కరరావు, కార్యదర్శి గంధం సత్యనారాయణ, ఆశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముళ్లపూడి వర్గానికి షాక్ ఇచ్చిన చంద్రబాబు

- మద్దిపాటి అభ్యర్థిత్వం ఖరారుతో ముళ్లపూడి వర్గం డీలా
- భవిష్యత్ కార్యాచరణపై చర్చలు
- వెంకట్రాజు అనుచరుల సంబరాలు

దేవరపల్లి: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు వర్గానికి టీడీపీ అధినేత చంద్రబాబు గట్టి షాక్ ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గం టీడీపీ టికెట్ మద్దిపాటి వెంకట్రాజుకు ఖరారు చేయడంతో ముళ్లపూడి బాపిరాజు వర్గం ఖంగుతింది. దాదాపు 15 నెలలుగా మద్దిపాటి, ముళ్లపూడి వర్గాల మధ్య పోరు జరుగుతోంది. నియోజకవర్గం ఇన్‌చార్జిగా కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును తప్పించి అధిష్టానం మద్దిపాటి వెంకట్రాజును నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమించారు. అప్పటి నుంచి నియోజకవర్గం టీడీపీలో రెండు వర్గాలు ఏర్పడి ఎవరి కార్యక్రమాలు వారు నిర్వహిస్తున్నారు. అనేక సార్లు అధిష్టానం వద్ద ఇరువర్గాల నాయకులతో పంచాయతీలు నిర్వహించినప్పటికీ ఎటువంటి మార్పురాలేదు. ఇన్‌జార్జిగా ముప్పిడిని కొనసాగించాలని ముళ్లపూడి బాపారాజు వర్గం పట్టుపట్టగా, మద్దిపాటినే కొనసాగించాలని మద్దిపాటి అనుచరులు అధిష్టానం వద్ద తన వాయిస్‌ను వినిపించారు. నియోజకవర్గం టీడీపీలో దాదాపు 15 నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. అయితే ముప్పిడి వెంకటేశ్వరరావుకు న్యాయం చేస్తానని అధినేత చంద్రబాబు చెప్పడంతో ముప్పిడి వెంకటేశ్వరరావు వర్గాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అయినా ముళ్లపూడి వర్గం పట్టు విడవకుండా మదిపాటికి వ్యతిరేకంగా పోరటాలు చేస్తూనే ఉంది. బుధవారం మద్దిపాటి వెంకట్రాజు, ముళ్లపూడి బాపిరాజును మంగళగిరి పార్టీ కార్యాలయాలనికి పిలిపించి చర్యలు జరిపారు. మద్దిపాటికి తప్ప మరెవరికి ఇచ్చినా కలిసి పనిచేస్తామని ముళ్లపూడి బాపిరాజు వర్గం చంద్రబాబుకు చెప్పింది. దీనితో మద్దిపాటికి టికెట్ ఖరారు కాదని ముళ్లపూడి వర్గం గట్టినమ్మకంతో ఉంది. అయితే మద్దిపాటి వర్గం చంద్రబాబును కలసి టికెట్ వెంకట్రాజు ఇవ్వాలని గట్టిగా పట్టుపట్టింది. ఎట్టకేలకు గురువారం గోపాలపురం టికెట్ మద్దిపాటి వెంకట్రాజుకు ఖరారు చేయడంతో ముళ్లపూడి బాపిరాజు వర్గం ఖంగుతింది. భవిషత్ కార్యాచరణపై ముళ్లపూడి బాపిరాజు వర్గం తర్జనభర్జనలు చేస్తున్నారు. మద్దిపాటి వర్గం సంబరాలు జరుపుకోగా, ముళ్లపూడి వర్గం ఇళ్లకే పరిమితమయ్యారు. ముళ్లపూడి బాపిరాజు వర్గం మద్దిపాటికి సహకరిస్తారా?లేదా అనేది తెలియవలసి ఉంది. ముప్పిడి వెంకటేశ్వరరావుకు కొవ్వూరు టికెట్ ఖరారు చేయడంతో ఆయన అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ముళ్లపూడి బాపిరాజు, జెడ్పీ మాజీ చైర్మన్, నల్లజర్ల

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆఫీస్ చిరునామా : డి.నెం. 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రాజు పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002.

(రూల్ 8(3) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునమనరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందినది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు [illegible] రూల్స్ 2002 [illegible] రూల్ 3 [illegible] అధికారములతో బుణగ్రహీతలు: 1. శ్రీ ప్రకాష్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : మాదిరెడ్డి సూర్య ప్రకాష్, తండ్రి : [illegible], డి.నెం.18/7/8-2, [illegible] రామచంద్రపేట, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534102. 2. శ్రీ ప్రకాష్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : మాదిరెడ్డి నాగ భాగ్య లక్ష్మీ కుమారి, భర్త : సూర్య ప్రకాష్, డి.నెం. 12-5-1/11, రామకృష్ణ పరమహంస వీధి, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534102. 3. మాదిరెడ్డి సూర్య ప్రకాష్, తండ్రి : [illegible], డి.నెం.12-5-1/11, రామకృష్ణ పరమహంస వీధి, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534102. 4. మాదిరెడ్డి నాగ భాగ్య లక్ష్మీ కుమారి, భర్త : సూర్య ప్రకాష్, డి.నెం.12-5-1/11, రామకృష్ణ పరమహంస వీధి, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534102. 5. మాదిరెడ్డి [illegible] రవితేజ, తండ్రి : సూర్య ప్రకాష్, డి.నెం. 3-5-1-216, [illegible], తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534102. 6. మాదిరెడ్డి [illegible], తండ్రి : సూర్య ప్రకాష్, డి.నెం.12-5-1/11, రామకృష్ణ పరమహంస MSA, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534102. 7. [illegible], తండ్రి : [illegible], [illegible], తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా - 534101. (అగ్రిమెంట్ నెం. TDPLMTF1905300001) వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.5,10,86,461/- [illegible] తేది.16-09-2022న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

[illegible] ఏలూరు వద్ద గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ [illegible] సెక్షన్ 14 [illegible] రూల్ 9 [illegible] తేది.13-03-2024న భౌతికంగా స్వాధీనత [illegible]

[illegible] రూ.5,10,86,461/- [illegible] శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible]

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం.1 : (డాక్యుమెంట్ నెం.1829/1996 ప్రకారం గల ఆస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] సబ్ డిస్ట్రిక్ట్, [illegible] మండలం, [illegible] గ్రామ పంచాయితీ మరియు గ్రామ [illegible] ఆర్.ఎస్.నెం.412 లోని ఎ.13.55 సెంట్లు [illegible] ఎ.6.68 సెంట్లు [illegible] ఎ.6.98 సెంట్లు [illegible] ఎ.1.16 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు : తూర్పు : [illegible], దక్షిణం : [illegible] ఆర్.ఎస్.నెం.411/1లోని భూమి, పడమర : [illegible], ఉత్తరం : [illegible]

ఐటమ్ నెం.2 : (డాక్యుమెంట్ నెం.1830/1996 ప్రకారం గల ఆస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] సబ్ డిస్ట్రిక్ట్, [illegible] మండలం, [illegible] గ్రామ పంచాయితీ మరియు గ్రామ [illegible] ఆర్.ఎస్.నెం.412 లోని ఎ.13.55 సెంట్లు [illegible] హద్దులు : తూర్పు : [illegible], దక్షిణం : [illegible], పడమర : [illegible], ఉత్తరం : [illegible]

ప్రదేశం : ప్రకాశరావు పాలెం
తేది : 13-03-2024
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్